# 67వ రోజు డంప్ యార్డ్ వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు

## ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి



**గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్:** రిలే నిరాహార దీక్షలో దోమడుగు గ్రామ ప్రముఖులు అభి శెట్టి రాజశేఖర్, మద్ది బాలరెడ్డి, మోహన్ రెడ్డి,కడాలి మురళి మంగయ్య శేఖర్ యాదగిరి దీక్షకు సంఘీభావం తెలిపారు.గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్-నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారంతో 67వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షలలో పాల్గొంటూ తమ నిరసనను తెలిపుతున్నారు.ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న మండల జేఏసీ కన్వీనర్ చిమ్ముల జయపాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "డంప్ యార్డ్ నిర్మాణం వల్ల పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు వాటిల్లనుంది. పర్యావరణ హానితోపాటు, తాగునీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. పశుపోషణ, వ్యవసాయం కూడా నష్టపోతుంది," అని అన్నారు. "ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పూర్తిగా విస్మరించి, ప్రదేశాన్ని ఖరారు చేయడాన్ని ఖండిస్తున్నాము. ప్రజల ఆరోగ్య భద్రతను పక్కన పెట్టి తీసు కునే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మేము దీక్షలను కొన సాగిస్తాము. డంప్ యార్డ్ ప్రణాళికను పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగదు," అని స్పష్టం చేశారు.స్థానికరైతులు, మహి ళలు, యువతఈ కార్యక్రమంలో మద్దుల బాలరెడ్డి, సదా నంద రెడ్డి, దేవేందర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, మంద భాస్కర్ రెడ్డి,ఆకుల సత్యనారాయణ ,జే. బాల్ రెడ్డి, ఆంజనే యులు,సూర్యనారాయణ, కరుణా కర్, అంజిగౌడ్, కిష్టా గౌడ్,భార్గవ్ చారి, అభిశెట్టి శ్రీని వాస్, కిరణ్, సాం ఋనాథ్, వినోద్,అప్సర్ దీపుకిషన్, పవన్ నవీన్‌జేఏసీసభ్యులుపాల్గొన్నారు.

# నాగారం లో భారీ స్థాయిలో హనుమాన్ శోభయాత్రా.

## పాల్గొన్నా పలు పార్టీల ముఖ్య నాయకులు..

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో హనుమాన్ శోభ యాత్ర ఘనంగా భారీ స్థాయిలో నాగారం మున్సిపాలిటీ లోని పలు పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని,నాగారం ఓల్డ్ విలేజ్ హనుమాన్ టెంపుల్ ముందు నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి బొడ్రాయి దగ్గర కొబ్బరికాయ కొట్టి హనుమాన్ శోభ యాత్ర ప్రారంభించారు. ఈ శోభ యాత్ర నాగారం మెయిన్ రోడ్డు గుండా పలు కాలనీ ల నుండీ పెద్దా సంఖ్యలో పాల్గొన్నారు.మరియు నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి హనుమాన్ దగ్గరా కొబ్బ రికాయ కొట్టి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభించారు. ఈ యత్రలొభక్తులు,పాల్గొనిహనుమాన్ శోభ యాత్ర నిర్వహించారు.





# "అభివృద్ధి సంక్షేమం బిజెపితోనే సాధ్యం" నినాదంతో బస్తి చలో కార్యక్రమం





## బిజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్

## ముఖ్య అతిథిగా చేంద్రరెడ్డి..

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో "బస్తి చలో" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ మాజీ కౌన్సిల్ సభ్యులు ఎం.సత్యనారాయణ నివాసంలో ఆయనకు ఘన సన్మానం చేయడం జరిగింది.అనంతరం ఆర్ఎల్ నగర్ వార్డ్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులను సన్మానించడంతో పాటు, వారి కోసం అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి హాజరయ్యారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ,"46 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో కార్యకర్తల త్యాగం, సేవా భావంతో బీజేపీ ప్రజలలో విశ్వాసాన్ని సంపాదించింది. పార్టీ పెద్దలను సన్మానించడం దైవ కార్యంతో సమానం. ఎం. సత్యనారాయణ జాతీయ స్థాయిలో పార్టీ కోసం చేసిన సేవలు మరువలేనివి. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని హామీ ఇచ్చారు.అలాగే, పారిశుద్ధ్య కార్మికులు కరోనా మహమ్మారి సమయంలో చేసిన సేవలు అపూర్వమైనవని కొనియాడారు."సమాజంలో పరిశుద్ధ కార్మికులను చిన్నచూపు చూడకూడదు. వారు లేకపోతే మన దైనందిన జీవితం సక్రమంగా సాగదు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మునిగంటి సురేష్, బొమ్మిడి బుచ్చిరెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్లు బుద్ధవరం లక్ష్మి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బుద్ధవరం వేణుగోపాల్, మామిడి జంగారెడ్డి, కౌకుట్ల రాహుల్ రెడ్డి, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వరరావు, భువనేశ్వరి, మాధవరావు, ఎలసాని నాగరాజు యాదవ్, ఏనుగు మహేందర్ రెడ్డి, మధు గౌడ్, చారి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# హనుమాన్ జయంతిలో లక్ష కమల పాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

## ఆత్రేయ శర్మ అపర దత్తాత్రేయుడు





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పెద్ద చెరువు కట్ట హనుమాన్ జయంతి ఉత్సవాలు గత 40 సంవత్సరాలుగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు ప్రధాన అర్చకులు ఆత్రేయ శర్మ అపర దత్తాత్రేయుడని ఆంజనేయ స్వామి సమస్త ప్రజానీకాన్ని సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆర్థికంగా అందర్నీ చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నట్లు మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు,హనుమాన్ జయంతి సందర్భంగా పెద్ద చెరువుగట్టు పై వెలసిన వీర హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతం అనంతరం ఆయన మాట్లాడారు గత 40 సంవత్సరాలు క్రితం సలాక కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో పెద్ద చెరువు కట్టపై పెద్ద గుండ్లు ఉండి నడవ రాకుండా ఉండేవని అప్పుడు హనుమాన్ దీక్ష ప్రారంభించారని ఆయన కుమారుడు శ్రీనివాస్ శర్మ ఆయన కుమారుడు ఆత్రేయ శర్మలు హనుమాన్ మాల దీక్ష నిర్వహిస్తూ పూజలు అందుకుంటున్నారని అన్నారు. కోరిన కోరికలు తీర్చే దేవుడుగా ఇక్కడ పూజలు అందుకుంటున్నారని అన్నారు. ఇది చెరువు కట్ట వీర ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఆత్రేయశర్మ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష 300 మంది స్వాములు దీక్ష విరమణ చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం కార్యక్రమాలు తోపాటు లక్ష పూల పూజ లక్ష తమలపాకుల పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు పట్టణ ప్రజలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహిస్తున్నారు హనుమాన్ జయంతి పురస్కరించుకొని శనివారం దేవాలయం ఆవరణ నుండి డీజే చప్పుడులతో హనుమాన్ భక్తి గీతాలతో బస్టాండ్ వరకు గాంధీ చౌక్ రామ్ మందిర్ ర్యాలీ నిర్వహించారు.. ర్యాలీగా వెళ్లి హను మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సదాశివపేట సిఐ మహేష్ గౌడ్ లు భారీ బందోబస్తు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి నాయకులు ఆలయ కమిటీ కార్యకర్తలుభక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.



# హనుమన్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..

**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** హనుమంతుడు అంటేనే అందరికీ అండగా నిలిచే స్వామి అని తనకు అండగా నిలవాలని కూచారం ఆంజనేయస్వామి ని వేడుకున్నట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు . మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామ%శీ% లోని పురాతన దేవాలయ ఆంజనేయ స్వామి దేవాలయాఓ లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసి హనుమాన్ శోభాయాత్ర లో ఆమె పాల్గొన్నారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ హయంలో కేసీఆర్ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి 22 లక్షల రూపాయలు మంజూరు చేశారని ఆమె గుర్తు చేశారు. గ్రామపుర ప్రముఖుల ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం జరిగిందని మహిమగల దేవుడుగా కుచారంలొని ఆంజనేయ స్వామి పేరుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్ పి చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, కొట్టాల యాదగిరి, ఎంపీపీ పురం నవనీత రవి, ఉదయ్ రంజన్ గౌడ్, ముప్పిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి, మేడ్చల్ మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, నరేష్,నందు గౌడ్, మగ్య నాయక్,రాజు నాయక్, వీరేష్ గౌడ్, రమేష్, కృష్ణ, శంకర్, మురళి,గ్రామస్తులు పుర ప్రముఖులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్న ప్రసాదాన్ని అందజేశారు.





# బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు.




## మాజి కౌన్సిలర్ అనితా సుధాకర్ రెడ్డి..

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ ఎస్వి నగర్ ప్రధాన రహదారి రోడ్ నెంబర్ - 1 వద్ద శ్రీ సాయి గ్రాండ్ మినీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ అధినేత ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా ఏర్పాటు చేసిన చలివేంద్రం (వాటర్ చిల్లర్)ను స్థానిక మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వేసవి కాలంలో క్రమం తప్పకుండ బాటసారుల దాహార్తిని దృష్టిలో పెట్టుకొని కుల మతాలకు అతీతంగా చల్లని తాగునీటిని అందించాలని చల్లని ఫ్రీజ్ వాటర్ ఏర్పాటు చేసిన ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా సేవలు ఎంతో అభినందనీయం అని పేర్కొన్నారు. కార్యక్రవ ంలో కోమిరెల్లి సుధాకర్ రెడ్డి,మోకు జగన్ మోహన్ రెడ్డి,కొత్త గోపాల్ రెడ్డి,మామిడి నవీన్ రెడ్డి,పైళ్ల మల్లా రెడ్డి,సారా బాల్ రాజ్, కోమిరెల్లి వీరారెడ్డి,ఉచిడి అంజన్ రెడ్డి,ఏనుగు రమణ రెడ్డి, పండగ నర్సింహా,మర్రి లక్ష్మా రెడ్డి,మోడల నర్సింహా,ఈశ్వర్,గుమ్మడి వేణు ,భాష తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి పై కత్తితో దాడి చేసిన కసాయి కొడుకు



**నర్సాపూర్,వాస్తవ తెలంగాణ//** కన్న తండ్రి పై కసాయి కొడుకు కత్తితో దాడి చేసిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వడ్ల దశరథ స్వరూప దంపతులకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పెద్ద కొడుకు నాగరాజు 35 సంవత్సరాలు.నాగరాజు ప్రవర్తన బాగాలేక రెండు సార్లు పెళ్లి చేసిన భార్యలు వెళ్ళిపోయారు.అప్పటి నుండి నాగరాజు టైలరింగ్ చేసుకుంటూ నర్సాపూర్ లోనే ఉంటున్నాడు.శనివారం చిన్నచింతకుంట లో ఉంటున్న తల్లిదండ్రుల ఇంటి వద్దకు నాగరాజు వెళ్ళి ఆస్తి విషయంలో గొడవపడ్డాడు. ఆ సమయంలో తల్లి స్వరూప కూతురు ఇంటికి వెళ్లడంతో తండ్రి దశరథ 65 ఉన్నందున మాట మాట పెరిగి ఘర్షణ మొదలవటంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో అతి కిరాతకంగా కన్న తండ్రి అయిన వడ్ల దశరథను పలుమార్ల పొడవడంతో రక్తపు మడుగులో కొట్టుకుంటున్న తండ్రిని వదిలేసి పరారయ్యాడు. అపస్మారక స్థితిలోకి చేరుకున్న దాశరథను చుట్టుపక్కల వారు గమనించి అంబులెన్స్ లో నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం నారాయణ హాస్పిటల్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలియజేశారు. ఈ విషయంపై ఎస్సై లింగం ను వివరణ అడగగా నాగరాజు తండ్రిని పొడిచిన విషయం వాస్తవమేనని ఇట్టి విషయంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. నాగరాజు పరారీలో ఉన్నాడని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే నిందితుని అరెస్టుచేసివిచారిస్తామనిఎస్సైలింగం తెలిపారు.

# హనుమాన్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లీ ఏప్రిల్ 12 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లీ సర్కిల్ అల్విన్ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన హనుమాన్ మండపాన్ని యువకుల ఆహ్వానం మేరకు దర్శించుకున్న సీనియర్ నాయకులు జిల్లా గేష్ నేత.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమ వంటి ధైర్యం, ఉన్నత శీలం, నా అనుకున్న వాళ్ళ కోసం దేనికైనా వెనుకాడక పోవడం వంటి లక్షణాలు రావాలని ఆకాంక్షించారు, హనుమా అంటే వస్తాడో లేదో కానీ జై శ్రీరామ్ అంటే మాత్రం తప్పకుండా మన పై హనుమాన్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని అన్నారు . ఈ కార్యక్రమంలో సాయి, నాగరాజు, రగు, సూరి, శ్రీనాథ్, పవన్,రమేష్,మహేష్,కిరణ్,ఖాజా,పాల్గొన్నారు

